

పరిష్కారం

చందు సోంబాబు

చదువుతోన్న పుస్తకాన్ని దిండుక్రిందికి తోసి టేబిల్ మీదున్న టైంపీస్‌వంక చూచేడు సత్యం. రాత్రి పన్నెండవుతోంది. కిటికీ ప్రక్కగా మడత మంచంపైన పడుకొని నిద్ర పట్టక శ్రీనివాసరావు అటూ ఇటూ దొర్లు తున్నాడు. జగన్నాథం సిగరెట్టు వెలిగించి వరూధినీ ప్రవరాఖ్యం చదువుతోన్నాడు. సత్యం కూడా సిగరెట్టు వెలిగించి శ్రీనివాసరావుని పలకరించేడు.

"ఏం గురూ! నిద్రపట్టడం లేదా?"

శ్రీనివాసరావు జోర్లా పడుకుని స్నేహితునికి సమాధానం చెప్పేడు "లేదు. నిద్రరావడంలేదు."

సత్యం సిగరెట్టుపొగని రైలింజన్లా గాల్లోకి వదిలి "నిద్రపట్టక పోడానికి కారణాలు మూడట." అన్నాడు.

"ఏమో! నాకు తెలీదు ఆ కారణా లేమిటో చెప్పు" అడిగేడు శ్రీనివాసరావుకూడా సిగరెట్టు వెలిగించి.

"దొంగతనం చేద్దామనుకునే

వాడికీ, ఆర్థికంగా దెబ్బతిన్న వాడికీ, సెక్స్ గురించి ఆలోచించేవాడికీను."

సత్యం మాటలకి మెల్లగా నవ్వుతూ లేచి కూర్చున్నాడు శ్రీనివాసరావు. జగన్నాధం పుస్తకాన్ని టేబిల్‌పైన పడేస్తు "గురుడికి సోమశీల గుర్తొచ్చుంటుంది!" అన్నాడు.

"ఏం! అదేనా కారణం?" అడిగేడు సత్యం.

"ఆ పిల్ల గురించి ఆలోచించ కూడదా?" తమాషాగా నవ్వేడు శీను.

"శీనూ! పరీక్షలు దగ్గర కొస్తున్నాయ్! గొప్పింటి ఆడపిల్ల పులిలాటిదిరాబాబు! ప్రేమలో పడ్డావా నిన్నార్పేస్తుంది. మరో ప్రక్క చదువు చంక నాకి పోతుంది. ఈ నెల్రోజులూ ఆ చిట్టెమ్మ గురించి ఆలోచించడం ఆరోగ్యానికి అంత మంచిదికాదు." అన్నాడు జగన్నాధం.

శ్రీనివాసరావు మాట్లాడకుండా గది తలుపులు తెరుచుకుని హాస్టల్ వరండాలోకి వెళ్ళి నించున్నాడు. హస్టల్లో ఇంకా అక్కడక్కడ దీపాలు వెలుగుతున్నాయి. వెన్నెల మత్తుగా కురుస్తోంది. చీకటి వెన్నెల్లో తెల్లగా అందంగా వుంది. మనసుకి పిచ్చి పట్టినట్టుగా వుంది శ్రీనివాసరావుకి. సోమశీల కళ్ళముందు తారట్లాడుతోంది, పాలరాతిబొమ్మలా, సోఫియా లారెన్‌లా, వెన్నెల కురుస్తోన్న ఆ రాత్రిని, వెన్నెల్లో వెన్నెల్లా వుండే సోమశీలనీ సొంతం చేసుకుని ఆ రాత్రిని ఏదో చేసేయాలని వుందతనికి. ఆ రోజు సాయంత్రం బీచిలో కూర్చుని కులాసాగా మాట్లాడుతూ అడిగేడు శ్రీనివాసరావు సోమశీలని.

"నన్ను చూసిన మొదటిసారి నీకెె మనిపించింది!" అని.

సోమశీల మెత్తటి ఇసుకలో తన పేరును చెక్కుతూ అన్నది "అరడుగుల మనిషినీ చూడగానే మనసు రెపరెప లాడింది!" అది గుర్తుకొచ్చి సన్నగా నవ్వుకొన్నాడు. మగవాడ్ని నువ్వు మొనగాడివని ఏ ఆడదన్నా అంటే చావుకు సిద్ధంగా వున్నవాడు కూడా మీసాలు దువ్వుతాడు. అదే ఆడదాని ఆడతనం, మగవాడి బలహీనత! శ్రీనివాసరావు లోపలి కొచ్చేడు అక్కడ్నుంచి. జగన్నాధం ముసుగు పెట్టబోతూ.

"శీనూ! అంత నిద్రరాకపోతే కొంచెం తీర్థం పుచ్చుకో. వెంటనే నిద్ర పడుతుంది" సలహా ఇచ్చేడు.

"నా దగ్గరలేదు. ఉంటే ఇంతసేపెందుకాగుతాను!" అన్నాడు శీను.

"టూ నాట్‌వన్ దగ్గరుంది. కాలరిపేట సరుకు. వెళ్ళదుగు!" అన్నాడు జగన్నాధం.

"వాడిస్తాడా?" అనుమానంగా

అన్నాడు.

"ఎవడికోసం! సరే నేనే వెళ్ళి తెస్తానుండు" అంటూ జగన్నాధం తలుపు తెరుచుకొని వెళ్ళిపోయాడు. అయిదు నిమిషాల్లో ఆయుధంతో సహా తిరిగొచ్చేడు జగన్నాధం.

"ఏరా సత్యం! నువ్వు కూడా ముగ్గులోకి వస్తావా?" అడిగేడు జగన్నాధం.

"పుణ్యం పురుషార్థం తప్పుతుందా?" అన్నాడు నవ్వుతూ సత్యం.

మిత్రులు ముగ్గురూ చాపమీద దగ్గర దగ్గరగా కూర్చున్నారు. మూడు గాజు గ్లాసుల్లోకి సీసాలోవున్న వచ్చటి ఔషధాన్ని వంపి సోడాలు అందుబాటులో లేని కారణంగా కూజలోని మంచి నీళ్ళని కలుపుకున్నారు. గ్లాసులు పైకి లేచాయి.

ఖాళీ గ్లాసులు కిందపెట్టి సిగరెట్లు వెలిగించారు. "ఇప్పుడు హాయిగా వుంది ప్రాణానికి. నౌ అయాం ఆన్ ది బోర్డర్" అన్నాడు శ్రీనివాసరావు కులాసాగా భుజం చరుచుకుంటూ.

"బొండరీ దాటగ్గురూ! సోమశీల గుర్తు కొస్తుంది!" అన్నాడు జగన్నాధం నవ్వుతూ.

"పూల్! సోమశీల నా కెప్పుడూ గుర్తుంటుంది. అసలు మర్చిపోడం అంటూ వుంటే కదా తిరిగి గుర్తు చేసుకోడానికి" సత్యం అనవసరంగా నవ్వేశాడు. నవ్వి అన్నాడు;

"గురుడు చాలా అమాయకుడై పోయాడు జగన్నాధం! సోమశీల గురించి వున్న రూమర్ తెలిసీ ప్రేమిస్తున్నాడు. శీనూ! ఒరేయ్ నా చిట్టి తండ్రీ సోమశీలకి కారెక్టర్ లేదట. పిచ్చిలోపడి మోసపోకురా బాబూ!"

సోమశీలని గురించి అలా మాట్లాడిన సత్యాన్ని హత్య చేయాలని పించింది, శ్రీనివాసరావు కా క్షణంలో.

"ఒరేయ్ గుడ్డోడా! తెలీకుండా ఆడపిల్లమీద నిందవేయకు. రేనత్యం! రాస్కెల్! ఈ క్షణంలో నా చేతిలో తుపాకే వుంటే నిన్ను కాకిని కాల్చి నట్టు కాల్చి పారేసేవాడిని. పూల్! సోమశీల శీనుగాడి ప్రాణంరా బాబూ! తప్పు. ఇంకెప్పుడు వెధవ మాటలు

● జడ్జి:—నువ్వు హోటల్లో కుర్చీలు, బల్లలు విరగ్గొట్టి, తర్వాత యజమానిని. సర్వరును కొట్టి వాళ్ళ చేతి ఎముకలుని విరగ్గొట్టావు. నువ్వు చెప్పదల్చుకున్న దేమయినావుందా ?

ముద్దాయి:—అప్పుడప్పుడూ అలాంటి బలహీనత నాకొస్తుంటుంది.

మాటాడకు. నాలిక తెగ్గోస్తాను." శ్రీనివాసరావు సత్యంవంక కసిగా చూస్తూ అన్నాడు, గోడకి జారగిల బడుతూ.

"శీనూ! నీ రూమ్మేట్లు సత్తిగా డంటున్నాడని తేలిగ్గా కొట్టి పారే యకు. బెజవాడలో ఎవడో క్రికెట్ కాప్టెన్‌తో తిరిగేదట. వాడిపేరు రాజా రావట. ఆ పిల్ల నువ్వంటున్నంత పతివ్రతేం కాదు; కళ్ళున్న ఎవర్నడి గినా ఆ మాట చెప్తారు. కొంచెం కళ్ళు తెరువు. అంతే!"

"స్టాపిట్ రాస్కెల్! మరో మాట కూస్తే చంపేస్తాను. నోరుందని వెధవ మాటలు మాట్లాడకు" శ్రీనివాసరావు సత్యం షర్టు పట్టుకొని గుంజుతూ అన్నాడు.

సత్యానికేడుపొచ్చింది స్నేహితుడి మాటలకి. శ్రీనివాసరావుపైన ఎదురు తిరిగేందుకు ధైర్యంలేనిఒక్క మనిషి సత్యం. సత్యం మనసు కష్ట పెట్టుకొని అన్నాడు "అవును! నిజ మెప్పుడూ నిష్ఠూరంగానే వుంటుంది. అసలా బాబూ అయి. నిజమే! నీచేతిలో తుపాకీ వుంచే నిజంగానే నన్ను కాల్చిపారేసే వాడివి. వప్పుకొంటున్నాను. లైలా దగ్గర స్నేహానికి తావుండదని గ్రహించేను. కాలేజిలో సోమశిల గురించి ఎలాటి కథలు ప్రచారంలో వున్నాయో తెలిసినవాడివి కనక నువ్వు నా స్నేహితుడని చెప్పానంతే! ఏకక్షణం కలుగుతోందని గ్రహించలేని ఫూల్ని నరికేయ్ నన్ను." ఆ మాట అంటున్న సత్యం కళ్ళల్లో నీరు గిర్రున తిరిగింది.

శ్రీనివాసరావు మాటాడలేదు. అప్పుడు జగన్నాధం అన్నాడు

"శీనూ! సత్యం అసహాయుడై పోయాడు. తాగిన మైకంలో ఏవో అన్నాడని కష్టపెట్టుకోకు. వాడు విన్న మాటనే నీకు చెప్పాడు. అంతేగా!"

శ్రీనివాసరావు కళ్ళు సగం మూసి తెరచి అన్నాడు సిగరెట్టు పొగని గాలిలోకి వదిలి.

"బొమ్మలాటపిల్ల కంటి కెదురుగా వుంటే ప్రతి అణాకాని వెధవకీ ఆశగానే వుంటుంది. ఆశ ఆశగానే మిగిలిపోవడంతో నోటికొచ్చిన మాటలనేస్తారు. అంతేరా అంతే! నేను ఛస్తే నమ్మను. సోమశీలని నేను ధాయిలంగా ప్రేమిస్తోన్నాను. ఆ అమ్మాయి గురించి ఎవరన్నా తెలీక మాటలు మాటాడితే నేను భరించలేను. దయచేసి నాకింకేం చెప్పకండి." అన్నాడు శ్రీనివాసరావు, సీసాలో మిగిలిన మందుని గ్లాసులోకి పోసుకుంటూ. అతని మాటలు విని సత్యం నీరసంగా గోడకి చేగిలబడిపోయాడు. జగన్నాధం కూడా సత్యం కాళ్ళ దగ్గర పడుకున్నాడు. శ్రీనివాసరావు మెల్లగా లేచి మంచంపైన పడుకున్నాడు, ఇంక మాటాడేందుకు ఓపికలేక. అతని కళ్ళముందు మాత్రం సోమశీల తారట్లాడుతోంది.

* * *

శ్రీనివాసరావు ఆ సాయంత్రం గర్ల్స్ హాస్టల్ కెళ్ళేడు. అతను వెళ్ళే

సరికి సోమశీల అందంగా వున్న ఒక కుర్రాడితో మాటాడుతోంది. శ్రీనివాసరావుని ఆ కుర్రాడికి పరిచయం చేసింది సోమశీల.

"ఇతను రాజారావు. బెజవాడలో నాతోపాటే బి. ఏ. చదివేడు. క్రికెట్ ఆటలో రంజీవరకు పోయాడు. రాజారావ్ ఇతను మిష్టర్ శ్రీనివాసరావు ఎం. ఏ. చదువుతున్నాడు నాతోపాటుగా."

శ్రీనివాసరావు, రాజారావుని పరీక్షగా చూసేడు. సన్నగా, పొడుగ్గా, ఎర్రగా అందంగా వున్నాడు. మరీ అంత పొడుగే కనక లేకపోతే 'చీర' కడితే ఆడదానిలా వుంటాడు రాజారావు అతను నిజంగా ఆడపిల్లయి వుంటే బావుండేదనిపించింది. కానీ అంతలోనే జెలసీ చెందాడు. సత్యం మాటలు గుర్తుకొచ్చాయి, సోమశీల రాజారావుతో బెజవాడలో తిరిగిందని.

రాజారావుని కుక్కపిల్లని ఆడించి నట్టుగా ఆడించాలనపించింది శ్రీనివాస రావుకి.

"అయిదు నిమిషాలు ఓపికపట్టండి. శారీ మార్చుకొస్తాను. అలా టౌన్ లోకి వెళ్దాం!" అని లోపలకు వెళ్ళిపోయింది సోమశీల.

సోమశీల అన్నమాట నిలబెట్టు కుంది. అయిదో నిమషం పూర్తి కాకుండానే వచ్చి:

"పదండి వెళ్దాం!" అన్నది.

రాజారావు లేచి నించున్నాడు. అతనితో సోమశీల చనువుగా మాట్లా డుతూ, తాకుతూ నడుస్తోంది. కంప రంగా వుంది శ్రీనివాసరావుకి. వాళ్ళిద్దరి మధ్యగా వెళ్ళి నడవాలనిపిస్తోం దతనికి. వాళ్ళు రోడ్డుమీద కొచ్చేసరికి కిక్కిరిసే జనంతో గుడిసె బండిలా వుండే విశాఖపట్నం పదో నెంబరు సిటీబస్సు వచ్చి ఆగింది. అందులో ఎక్కడం సామాన్యమైన వారికి తేలి కైన విషయంకాదు. కానీ అక్కడ ఆడపిల్లలకి రద్దీగా వున్న బస్సు లెక్కడం అంటే వల్లమాలిన ఇష్టం.

సోమశీల చాలా తేలికగా బస్సు ఎక్కేసింది. వెనకగా రాజారావు ఎక్కేడు. శ్రీనివాసరావు కొంచెం ఎడం అయ్యాడు వాళ్ళకి. సోమశీల బస్సులో ఒత్తిడిచేత రాజారావుకి తగులుతోంటే, శ్రీనివాసరావు భరించ లేకపోతున్నాడు. రాజారావుని చంపే యాలని వుందతనికి. రాజారావు నడుంచుట్టూ చేయివేసి నించోంది సోమశీల. అటు చూడ్డం ఇష్టంలేక తల తిప్పేసుకున్నాడు శ్రీనివాసరావు.

బస్సుదిగి హోటల్లో ఫామిలీ రూంలోకి వెళ్ళి కూర్చున్నారు. శ్రీని వాసరావు మౌనంగా కూర్చోడం చూసి అడిగింది సోమశీల. "అలా వున్నావేం?" అని.

"తల నొప్పిగా వుంది!" సిగరెట్టు వెలిగిస్తూ అన్నాడు తను.

"ఏవన్నా టాబిలెట్స్ తేనా?" అడిగేడు రాజారావు.

"ఫర్లేదు. అదేపోతుంది!" అన్నాడు.

"నో! వుండండిప్పుడే వస్తాను." అంటూ రాజారావు బయటికి వెళ్ళిపో యాడు. అతను వెళ్ళినవైపే చూస్తూ అన్నది శీల.

"రాజారావు చాలా మంచివాడు."

"అవును ఎదుటి మనిషి కష్టాన్ని ఇట్టే గ్రహించగలడులా వుంది."

ప్రశ్నార్థకంగా చూసింది సోమ శీల. అంతలో అతనే వచ్చాడు.

"సారిడాన్ దొరికింది కాఫీతో వేసుకోండి. వెంటనే పోతుంది మీ

Bensons 286C/6 TEL
మీరు త్రాగే కాఫీ చిక్కగా, కమ్మగా, స్ట్రాంగ్‌గా మరియు క్షణంలో కావాలంటే...
బ్రూ
మీకు కావల్సింది అదే
BRU
INSTANT
CHICORY
బ్రూక్ బాండ్
బ్రూ
ఇన్‌స్టాంట్
కాఫీ చికరీ బ్లెండ్
చిక్కని, స్ట్రాంగ్
కాఫీ చికరీ బ్లెండ్
క్షణంలో తయారౌతుంది!
సేద దీర్చి, ఉల్లాసాన్నివ్వటంలో
దాన్ని మించినది లేదు.

నొప్పి?" అన్నాడు రాజారావు.

"దేశసేవకి బాగా పనికొచ్చేలా వున్నారు. పాలిటిక్స్‌లో దిగక పోయారూ?" అన్నాడు శ్రీనివాసరావు.

రాజారావు నవ్వే డతని మాటలకి.

"మీరెన్ని రోజులుంటా రిక్కడ?" అడిగేడు శ్రీనివాసరావు. అతను ఆరోజే వెళ్ళిపోతే బాగుండునని మనసులో వుంది.

"ఎల్లుండి వెళ్ళిపోతాను సార్! విజయనగరంలో మా అక్కయ్య వుంది. చూసి వెళుతూ ఇక్కడ శీల వుందని దిగేను. అసలీపేశే వెళ్ళిపోయే వాడిని. కానీ శీల తనమీద ఒట్టు పెట్టింది."

రాజారావు మాటలకి సోమశీల అన్నది "అవున్నన్ను చూసి రెండే ళ్ళయింది. మెరుపులా కనబడి మాయ మైపోవాలనుకున్నా వేమిటి? అదేం కుదర్దు."

సోమశీలమీద వున్న ప్రచారాలు నిజమేనా? అన్న సందేహంలో కొట్టుమిట్టాడుతోన్నాడు శ్రీనివాసరావు. తను సోమశీలను దారుణంగా ప్రేమి స్తున్నాడు. తనింకా ఆమెకి భర్త కాలేదు కానీ భార్యాభర్తలమధ్య సంబంధం తనకీ, సోమశీలకీ వుంది.

అలాంటిది తనముందే రాజారావుతో ఆ విధంగా సోమశీల మసలడం నచ్చ లేదతనికి.

"శీలా! ఏ పద్ధతి నాకేం బాగో లేదు. నే నీ్నకు కాబోయే మొగుడ్ని. నా ముందు ఎవడో అణాకానీ వెధ వతో ఇంత సన్నిహితంగా మసలడం నేను సహించలేను. నా రక్తం మరిగి పోతోంది. ప్లీజ్ రాజారావుని పొమ్మను - దూరంగా నా క్కనబడ కుండా పొమ్మను" అని చెప్పా లను కున్నాడు.

టిఫిన్ ముగించి కాఫీ తాగేక బయట కొచ్చేరు. "శీలా! నేను లాడ్జికి వెళ్ళిపోతాను. తిరిగి దర్శనం?" అడిగేడు రాజారావు నవ్వుతూ.

సోమశీల అతని చేతిని పట్టుకుని నొక్కుతూ "నువ్వు రాక రాక వచ్చేవు కనక, రేపు కాలేజికి వెళ్ళను.

● జడ్జి:—ఖరీదయిన బట్టలున్న ఆ సూటుకేసును నువ్వు దొంగి లించావు ఎందుకని ?

ముద్దాయి—ప్రతిసారి పాతగుడ్డలతో కోర్టుకు రావడం నాకు చిన్నతనంగా వుంది

నీ రూం నెంబరెంతన్నావ్? ఇరవై నాలుగు కదూ! ఆల్ రైట్! సరిగ్గా పదకొండు గంటలకి నేను నీ లాడ్జి కొస్తాను. ఎక్కడికీపోను. వీలుంటే సింహాచలం వెళదాం!" అన్నది. ఆ మాటలు విని రాజారావు వెళ్ళిపోయాడు

సోమశిల తనని కూడా రమ్మని చెప్తుందనుకొన్నాడు శ్రీనివాసరావు. కానీ ఏమీ చెప్పిందికాదు. బస్సులో అడిగేడు శ్రీనివాసరావు.

"రేపు కలుద్దామా?" అని.

"సారీ శ్రీనూ! విన్నావుగా రాజాకి చెప్పేను. రేపు సింహాచలం వెళ్దామని. మనం తర్వాత కలుద్దాం" అన్నది.

శ్రీనివాసరావుకి కొరడాతో వీపుమీద ఛళ్ళుమని కొట్టినట్లనిపించింది. విశాఖపట్నంలో వున్న సముద్రం లోతున్నా తెలుసుకోవచ్చు. సోమశిల మనసుని అర్థం చేసుకోడం అంత తేలిక కాదనిపించింది.

గర్ల్సు హాస్టల్ దగ్గర సోమశిల దిగిపోయింది. శ్రీనివాసరావు హాస్టల్ సిద్ధార్థలో తన రూంని చేరేటప్పటికి రాత్రి ఎనిమిదిన్నరయింది.

* * *

శ్రీనివాసరావుకి ఎప్పుడూ తాగనంతగా తాగేసి కంటికగపడ్డ వాడినల్లా కాల్చిపారేయాలని వుంది. సూట్ కేసులోంచి అందమైన సీసాని బయటకి తీశాడు. దానిమీద గోల్డ్ రిబాండ్ విస్కీ అని రాసి వుంది. మూత తీసి సీసా మూతిని నోట్లో పెట్టుకుని తాగడం మొదలు పెట్టాడు.

కంఠం మండుతోంది. చేత్తో కంఠాన్ని సవరించుకున్నాడు. తడబడుతున్న అడుగులతో వెళ్ళి మంచం మీద కూర్చున్నాడు. అతనికి తెలీ

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

హస్త ప్రయోగం. అంగము చిన్నదగుట సంభోగ కాలమందు అకస్మాత్తుగా కృశించి అసంతృప్తి చేయుట శుక్లనష్టము నపుంసకత్వము. (ఒక్క డోసుతో ఎన్నడు కనని ఎరుగనంత వీర్యస్తంభన శక్తి హామీయిచ్చును. స్త్రీలకోసం ప్రతి పురుషుడు [illegible] ఉబ్బసము, (దమ్ము) బోదకాళ్ళు, కుష్ఠు, బొల్లి, [illegible] వ్యాధులు. కడుపునెప్పి, చెవుడు, పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా: పి కుమారస్వామిదేవర
ట్రావెలర్సు బంగళారోడ్, తెనాలి. (ఏ. పి.)

కుండా ఏడుపొస్తోంది. వెక్కి వెక్కి ఏడ్చాడు. జుత్తు పీక్కున్నాడు. ఒంటి మీదున్న చొక్కాని చింపేసుకోవాలనిపించింది. రూంలోవున్న పుస్తకాలని దూరంగా పారేయాలనిపించింది శ్రీనివాసరావుకి. పన్నెండవుతోంది. ఈ పాటికి సోమశీల రాజారావుగాడి కోసం లాడ్జికి వెళ్ళివుంటుంది. రాజారావు సోమశీలని దగ్గరగా తీసుకొంటూ ఉంటాడు. సోమశీల అందాన్ని త్రాగడానికి ప్రయత్నం చేస్తూ వుంటాడు. శ్రీనివాసరావు కళ్ళకి ఓ అందమైన హోటల్లో ఒక గది, ఆ గదిలో అందమైన మంచం, ఆ మంచంమీద రాజారావు, రాజారావు ప్రక్కనే అతని చేతుల్లో సోమశీల కనబడుతున్నారు. కానీ ఆ విధంగా సోమశీల గురించి ఊహించడానికి మనసొప్పలేదతనికి.

సోమశీల పేరు ప్రతిష్టలతోపాటు లక్ష్మీదేవికి మొగుడై కూర్చున్న చలపతిరావుగారి ఏకైక గారాబుపట్టి. ఆ పిల్ల పుట్టిన వెంటనే చలపతిరావుగారి భార్య కన్ను మూయడంతో ఆయన కళ్ళన్నీ ఆ పిల్లమీద పెట్టుకొని పెంచారు. సోమశీల చెప్పింది వేదం ఆ తండ్రికి. ఆ పిల్ల కిష్టంలేని పని చేయడం అంటే ఆ తండ్రికి సుతరాము నచ్చదు. ఏ విషయంలోనైనా సరే ఆ పిల్ల మనసు కష్టపడిందని తోస్తే కారణం వెదకందే నిద్రపోరు చలపతిరావుగారు. పెద్ద పెద్ద నదులకి సైతం ఆనకట్టలు కట్టిన ఆ మనిషి కూతురిపైన ప్రేమ విషయంలో ఆనకట్ట కట్టలేకపోయారు. శ్రీనివాసరావుకి ఆ విషయం తెలుసు. కనక సోమశీల సంస్కృతినీ, నాగరికతని తప్పుగా అంచనావేసి దారుణంగా ఆలోచించడం అతని కిష్టం లేదు. నాగరికత పెరిగింది. సంఘంలో మగవాడితోపాటుగా సమానమైన అర్హతలని సంపాదిస్తోన్న ఆడది మగవాడితో మాట్లాడ్డం, చనువుగా తిరగడం తప్పేంకాదు. ఆ చనువుని తప్పుగా తీసుకోడం బుద్ధిహీనుల లక్షణం. శ్రీనివాసరావుకి ఆరాటంగా వుంది. మంచంమీద పడుకోవాలని లేదు. నేలమీద పడుకున్నాడు శ్రీనివాసరావు.

"ఇక నిన్ను ఉపేక్షించను సోమశీలా! నిన్ను ప్రేమించిన వెధవని. నీ మీద నమ్మకం వుంది నాకు. నిన్ను పెళ్ళి చేసుకుని ఇంట్లో కట్టి పారేస్తాను. నువ్వేం నాగరికతని నేర్చుకోనవసరంలేదు. నువ్వింట్లో పడివుంటే నాకంతే చాలు!"

అంతలో తలుపు తోసుకొని సత్యం, జగన్నాధం గదిలోకి వచ్చారు. వాళ్ళని చూడగానే మనసు స్థిమితం లేని శ్రీనివాసరావు వెక్కి వెక్కి ఏడవడం మొదలు పెట్టాడు.

• • •

"రాజారావు వెళ్ళిపోయాడు వెళ్ళే ముందు నిన్ను కలుసుకోవాలనుకున్నాడు. కానీ వీల్లేకపోయింది పాపం!" అన్నది సోమశీల శ్రీనివాసరావుతో.

"నాకు మాత్రం ఏమీ అనిపించ

లేదు." శ్రీనివాసరావు ముభావంగా అన్నాడు.

"అదోలా వున్నావ్? రెండ్రోజుల్నుంచీ కనబడలేదని కోపమా?" దగ్గరగా జరుగుతూ అడిగింది సోమశీల.

"రెండ్రోజుల్నుంచీ కనబడక పోతేయేం! ఇప్పుడు కనబడుతున్నావుగా!" అన్నాడు శ్రీనివాసరావు.

"నీ మొఖంలో జెలసీ కనబడుతోంది!" అంది నవ్వడానికి ప్రయత్నం చేస్తూ. సోమశీల చేతిలోకి మెత్తని ఇసుకని తీసుకొని తిరిగి క్రిందపోస్తూ.

శ్రీనివాసరావు సోమశీల మొహంలోకి చూస్తూ "జెలసీనా? ఎందుకు? నాకు జెలసీ అంటే ఎలా వుంటుందో తెలీదు!" అన్నాడు.

"ఇప్పుడు నీ మనసులో వున్నదే జెలసీ అంటే!"

శ్రీనివాసరావు కొన్ని క్షణాలు ఆమె కళ్లల్లోకి గుచ్చి గుచ్చి చూసి ఆమె చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

చీకటి పడుతోంది. బీచిలో జనం లేరు. అక్కడుంది వాళ్ళిద్దరే!

ఆమె రెండు భుజాలని గట్టిగా పట్టుకొని దగ్గరగా లాక్కుంటూ అడిగేడు.

"శీలా! నే నడిగే దానికి నువ్వీ రోజు సూటిగా సమాధానం చెప్పాలి"

శీల, అతని చేతుల్ని విడిపించుకొంటూ అన్నది "నీ మనస్సులో ఏదో దెయ్యం ప్రవేశించింది. రాజారావుని చూసిన దగ్గర్నుంచీ నీ మాటలే వేరుగా ఉన్నాయి."

"అవున్నిజమే! శీలా! నీ దగ్గర నాకు తప్ప మరో మనిషికి చోరవ, సన్నిహిత్యం ఉండడం నేను సహించలేను. అది నాకు బాగోదు. అందుకే నే నీ రోజు ఈ నిర్ణయాని కొచ్చేను."

శీల నవ్వింది. నవ్వి "ఏమిటో ఆ నిర్ణయం?" అడిగింది.

"పరీక్ష అవగానే పెళ్ళికి ఏర్పాట్లు చేయాలనుకొంటున్నాను."

"పెళ్ళా?" ఆ మాటకి ఆశ్చర్యాన్ని ప్రకటించింది సోమశీల.

శ్రీనివాసరావు పిచ్చిపట్టిన వాడిలా అయిపోయాడు. "అవున్నేను మాటాడేది మన పెళ్ళి గురించి" అన్నాడు.

"నువ్వు చాలా పిచ్చివాడివి" అంది నవ్వుతూ సోమశీల.

"శీలా! వింతగా మాటాడి నాకు చిరాకు తెప్పించకు. అసలే నా మనసు బాగోలేదు" అసహనంగా అన్నాడు.

"శీనూ! నిన్ను పెళ్ళి చేసుకుంటానని నే నెప్పుడూ అనలేదే! ఎలా అనుకున్నా వసలు?"

"శీలా!"

సోమశీల కొద్దిగా వెనక్కి జరిగింది. "శీనూ! ఇంతకాలం నుంచీ నువ్విదే అభిప్రాయంలో ఉంటే మటుకు చాలా పొరబడ్డావు. నేను పెళ్ళి చేసుకోబోయే వాడికి చాలా అర్హత లుండాలి. నేను గొప్పింట్లో పుట్టిన దాన్ని. నా కెన్నో కోరిక లుంటాయి. అవన్నీ తీర్చగలిగిన వాడు నాకు కావాలి. నువ్వు తీర్చ గలవా?"

"ఏమిటో కోరికలు?" అడిగేడు మెల్లగా. అతని గొంతులో జీర అస్ప

షంగా పలుకుతోంది.

"నీ వల్ల తీరేవికావు. శీనూ! నీకు కారుందా?" అడిగింది.

"లేదు."

"అందమైన మేడ?"

"లేదు."

"బ్యాంక్ ఎకౌంటు?"

"లేదు."

"నువ్వు నన్ను చేసుకొని ఏం చేయాలనుకొంటున్నావ్!"

"నిన్ను నేను నమితంగా ప్రేమించేను శీలా! నిన్ను నా హృదయంలో ఉంచి ఆరాధించే మనసుంది నాకు. అది చాలదూ?" అన్నాడు.

సోమశీల గలగల నవ్వేసింది.

"వెధవ మనస్సు. కథల్లోని మాటలు నాకు తలనొప్పి. పెంపుడు కుక్కని గొలుసుతో కట్టినట్టు, మంగళ సూత్రం కట్టి ఇంట్లో కూర్చోమంటే కూర్చునే దాన్ని కాదు నేను"

శ్రీనివాసరావు సోమశీల భుజాన్ని గుచ్చి పట్టుకున్నాడు. అతని కళ్ళు నిప్పులు కురుస్తున్నాయి.

"ఏం, రాజారావుగాడి కంటే తీసిపోయానా? వాడొచ్చేకే నీలో నాకి మార్పు కనబడుతోంది" అన్నాడు.

"నువ్వెందుకు గిల్టీ ఫీలవుతున్నావో అర్థం అయింది. అందుకే నిన్ను మరోసారి ఫూల్ అనాలనుంది.

"శీనూ! మా డాడీ నన్ను కళ్ళల్లో పెట్టుకొని పెంచాడు. నా మనసు కష్టం కలిగిందని ఏ మాత్రం తెలిసినా కారణం వెదకందే నిద్రపోడు. నా ప్రవర్తనలో తప్పుపట్టే ధైర్యం వీళ్ళనికి నీ లాటి సామాన్యమైన మనసులకి ఉండదనే రూలు జగమెరిగిన సత్యం. ఎవరన్నా తప్పు పట్టినా - ఆ తప్పు రైటుగా చెలామణీ అయిపోయినవరకు తప్పు పట్టిన మనిషి కాలిపోగల ప్రమాదం గూడా వుంది. శీనూ!

పెళ్ళికాని వయసులో ఉన్న ఆడదానికి మగవాడి అవసరం మగవాడికి ఆడదాని అవసరం ఎంతేనా వుంది. కేవలం నేను అందుకే నీతో స్నేహం చేశాను. రాజారావు కూడా నీ లాటి స్నేహితుడే నాకు. చెప్పు నన్ను పెళ్ళి చేసుకొనేపాటి ధైర్యం నీకిప్పుడుందా?" సోమశీల కళ్ళల్లో నీరు గిర్రున తిరిగింది. శ్రీనివాసరావు

● తప్పిపోయిన వ్యక్తిని గురించి రష్యా ప్రభుత్వ వార్తాపత్రికలో అధికార ప్రకటన:

నీవా నదిలో కొట్టుకపోయాడని నమ్మబడుతున్న పెట్రోవిచ్ కళేబరం యొక్క ఆచూకీ తెల్పినవారికి తగు బహుమతి ఇవ్వబడగలదు మరణించిన వ్యక్తి వివరాలు: సాధారణమైన ఎత్తు నీలి రంగు కళ్ళు, తెల్లని జుత్తు, చప్పిడి ముక్కు. ముఖ్యమైన గుర్తు: ఈయనకు నత్తి.

మాటాడలేదు.

"నాకు తెలుసు శీనూ! నిజం చెబితే మాటాడ లేవని నాకు తెలుసు. నిన్ను నేను వంచించలేను. అందుకే నిజం చెప్తున్నాను. అంతా మర్చిపో శీనూ! ఈ రోజు నేనే నీకు చెప్పా లనుకొన్నాను. నా పెళ్ళి నిశ్చయమై పోయింది హైదరాబాద్‌లో గోవింద రావ్ అండ్ కంపెనీ ప్రొప్రయిటర్ నన్ను పెళ్ళి చేసుకోబోతున్నాడు. అతనికి నాలుగు కార్లు, నాలుగు మేడలు, చేతినిండా డబ్బు, బ్యాంక్ ఎకౌంటు నగలు, హైదరాబాద్‌లో ద్రాక్ష తోటలు .. చాలా ఉన్నాయి. ఒకవేళ నీకు నిజం చెప్పకుండా వంచించి పెళ్ళి చేసుకోవాలన్నా, ఈ సుఖా లన్నింటినీ ఎలా వదులుకో గలను?" అడిగింది జీరపోయిన గొంతుతో.

"అయితే నన్ను వంచించలేక పోయిన దానివి గోవిందరావు కళ్ళు నెందుకు కప్పాలను కొంటున్నావ్!" అడిగేడు. సోమశీల నవ్వింది. "కళ్ళు కప్పాలని నే నేం అనుకోడంలేదు. ఇన్ని సుఖాలమధ్య వున్న మనిషికి పెళ్ళాం గురించి ఆలోచించే పాటి తీరికుంటుందంటే నేను నమ్మను. అతని ఇంటిని ఆస్తిని కాపలా కాయడానికో, నలుగురిలో నా భార్యంటూ చెప్పుకోడానికో ఒక ఆడది కావాలి.

ఆ ఆడది చదువుకొన్నదై వుండాలి. అందంగా ఉండాలి. గొప్పింట్లో పుట్టి నాగరికత అబ్బినదై ఉండాలి. అంటే! అతనితోపాటు క్లబ్బుల కెళ్ళాలి. పార్టీల కెళ్ళాలి. పరాయి మగాళ్ళతో చొరవగా ఉండాలి. అవసరం అయితే ఆ నాగరికులతోపాటుగా తాగాలి. తర వాలి. శీనూ! పెళ్ళికి ముందు నా ప్రవర్తన గురించి తెలుసుకొనే పాటి తీరిక ఆ దేవుడికి వుండదు. ఉన్నా, నాగరికత పేర్న, సరదాగా తిరిగిందని తోసిపారేస్తాడు. అంతే! మీదు మిక్కిలి సంతోషిస్తాడు." అన్నది, జీరపడుతున్న గొంతుతో సోమశీల.

శ్రీనివాసరావుకి మాటాడ్డానికి మాటలు కరువైనాయి. సోమశీల నవ్వింది. ఆ నవ్వులో తెలీని బాధ కదిలింది.

"నన్ను చూస్తే నీకు అసహ్యంగా లేదూ?" అడిగింది శ్రీనివాసరావుని సోమశీల. శ్రీనివాసరావు సోమశీల వంక చూస్తూ చెప్పాడు.

"చేతిలో తుపాకీ వుంటే నిన్ను కాల్చిపారేసి నీ శవాన్ని ఈ సముద్రంలో పారేయాలని వుంది!"

అతని మాటలకి సోమశీల వెక్కి వెక్కి ఏడ్చింది. కొన్ని క్షణాల తర్వాత లేచి నించుని "శెలవు" అన్నది. తరువాత మెల్లగా నడుస్తూ వెళ్ళిపోయింది సోమశీల.

శ్రీనివాసరావుకి వెళ్లిపోతున్న సోమశీలని చూస్తుంటే గొప్పింటి ఆడపిల్ల పులిలాటిదన్న జగన్నాధం మాటలు గుర్తు కొచ్చేయి. ఆ పులితో ప్రేమ జూదం లాటిదని గ్రహించేడు శ్రీనివాసరావు. తన కెప్పుడూ లేని దిగులు కలిగింది. ఆ దిగులుతోనే సముద్రం వంక చూస్తూ వుండిపోయాడు.

●●●